
# శిథిలాల మధ్య నిశ్శబ్ద రాగాలు

పాండ్రంకి సుబ్రమణి

వారం రోజులుగా ఆఫీసు వాతావరణం వివిధ రకాల వార్తలతో వేడెక్కిపోతోంది. హోరెత్తిపోతోంది. ఉప్పెనలా రాబోతున్న ఆఫీసు ఇన్‌స్పెక్షన్ గురించి ముందస్తు పథకాలు దిద్దలేక, పెండిగులోనున్న పలు ఆడిట్ క్వరీలను సరిదిద్దలేక అడ్మినిస్ట్రేషన్ కుతకుతలాడిపోతోంది. ఆఫీసు అడ్మినిస్ట్రేషన్ ఇన్‌స్పెక్షన్ కోసం సెంట్రల్ విజిలెన్సు ఆఫీసరు ఢిల్లీనుండి యేతెంచుతున్నారంటే కొంగుబంగ్రా మరేవిటీ! విజిలెన్సు ఆఫీసరు రావడానికి వారం రోజులు ముందుగానే ఆఫీసంతటా ఓ విధమైన నిశ్శబ్దం చోటుచేసుకుంది. పనితీరులో ఎన్నడూ లేని నిరాశ పుట్టుకొచ్చింది.

మారుమూల గిరాటేయబడ్డ పూలకుండీలను అమాంతం అందిపుచ్చుకొని, వాటిలోని మట్టిని తడిపి, నర్సరీనుండి మొక్కల్ని తెచ్చి వాటిలో నాటి ఆవరణలో, నడవలో వరసగా ఉంచారు. మధ్యాహ్నవేళ పోరాట ప్రదర్శనల్ని యూనియన్ వాళ్లు అర్థాంతరంగా ఆపేసారు- ఏదో కారణం చెప్పి. అంతలావు మారిపోతూన్న ఆఫీసు వాతావరణాన్ని, అంతవేగంగా మారిపోయిన మనుష్యుల ప్రవర్తన గురించి దూరంగా నిల్చుని మనసు పొరల్లోనుంచి తొంగి చూస్తూ దృష్టి కేంద్రాన్ని విప్పార్చుతూ గమనించసాగాను.



భవానీశంకర్‌గారు ఐ.ఆర్.ఎస్ శ్రేణికి చెందినవారు. పలు డిపార్ట్‌మెంటలలో పలు హోదాలలో పనిచేసినవారు. నిర్వహణలో నియమపాలనలో సర్వసమర్థులని విఖ్యాతి గడించిన వారు. తూర్పు దిశన చెలరేగిన తీవ్రవాద ఉద్యమాన్ని అదుపులోకి తెచ్చి, ఒక పెద్ద రాష్ట్రాన్ని జాతీయ పరిధిలోకి మళ్లించి డిపార్టుమెంటు నిర్వహణలో వినూత్న తేజస్సుని ఉద్దీపింపజేసిన చండశాసనుడిగా ఘనత సంపాదించారు.

ఆయనగాని ఓ చిన్నపాటి గీతగీస్తే, అది అగ్నిరేఖగా మారి జ్వలించి డిపార్ట్‌మెంట్ చుట్టూ మెరపుతీగలా పాకుతుందంటారు.

చాలామందికి తెలియని బయటకు పొక్కని పెక్కు ఈగో సమస్యలు ఆఫీసర్ల మధ్య చాప క్రిందనీళ్లలా తచ్చాడుతుంటాయి. నేనూహించినట్లే మా సీనియర్ ఆఫీసరు పనిలోపడి నన్ను పిలవడం మరిచారు. లాంఛనప్రాయంగా నన్ను విజిలెన్సు ఆఫీసరుకి పరిచయం చేయలేదు. పిలవకపోయినా పాయే- కనీసం నా విషయమై అడ్డదిడ్డమైన రీతిలో అస్తవ్యస్తంగా మలచి ముందుంచకపోతే - అదే పదివేలు. అప్పుడప్పుడు ఊహ వాస్తవరూపం దాలుస్తుంది. మా సీనియర్ ఆఫీసరుగారి తేనెపూసిన కత్తులు తెరమరుగునుండి రంగప్రవేశం చేశాయి.

ఆ చెమ్చాగాళ్లు విజిలెన్సు ఆఫీసరుకి చిన్న చిన్న విషయాలకు ముక్కు, నోరు, చెవులు జోడించి యేదో చెప్పినట్టున్నారు. నా గురించి విజిలెన్సు ఆఫీసరు ప్రస్తావన తెచ్చినట్లు ఆఫీసంతటా పుకార్లు ఫెళ్లున వ్యాపించాయి. ఆ

రోజు సాయంత్రం ఆయన నన్ను పిలిచారు. మా పెద్దమ్మాయి పెళ్లి వ్యవహారాలు ముగించడానికి ట్రాన్స్‌ఫర్ ఉద్యమంలో మునిగి ఉన్నాను. హెడ్డాఫీసుకి పిటీషన్లు పెట్టుకున్నాను. పలువురు సీనియర్ ఆఫీసర్లను స్వయంగా కలుసుకొని మొరపెట్టుకున్నాను. పోస్టింగు సంపాదించడం అంటే, గెలుపొందబోయే పార్టీ టిక్కెట్టు అందుకున్నంత పోరాటమన్నమాటా! ఇటువంటి క్లిష్ట పరిస్థితిలో చిన్నటి కొర్రీ కూడా ఆశాసౌధంపై గొడ్డలిపెట్టుగా మారవచ్చు. నుదుటిపై ముచ్చెమటలు పోసాయి. మా సీనియర్ ఆఫీసరుగారి వానర సైన్యంపై కస్సు బుస్సున రేగింది.

''గుడ్‌మార్నింగ్ సార్!'' అంటూ గదిలోకి ప్రవేశించాను. ఆయనొక్కరే గదిలో కూర్చోవడం చూసి ఆశ్చర్యం కలిగింది. గంభీరమైన వాతావరణం, మనిషి ఆరడగులు పొడవుంటాడు. ఎరుపురంగు, హుందాతనం ఉట్టిపడే ముఖం. ఏదో పెద్ద తతంగమే జరుగబోతున్నదనుకొని ముఖం నిండుగా నవ్వుల గీతల్ని పులుముకొని దూరంగా నిల్చున్నా తదేకంగా చూస్తూ.

''సిట్‌డౌన్ మిస్టర్ సుబ్రహ్మణ్యం!'' ఆయన ఆదేశాన్ని పాలిస్తూ ఒదిగి కూర్చున్నాను. కనిపించీ కనిపించని విధంగా అతని కళ్లలో చిర్నవ్వు పూబంతులు కనిపించాయి. ''తీసుకోండి!'' అంటూ బిస్కట్ల ప్లేటుని నా ముందుకు తోయడం చూసి నిజంగా విస్మయం కలిగింది. నేను ముట్టుకోలేదు.

నీరసం నిండిన మనసుతో నవ్వేందుకు ప్రయత్నిస్తూ ఆయన మనసు లోతుల్ని అంతర్‌దృష్టితో స్పృశించేందుకు ప్రయత్నిస్తున్నాను. నా చూపులో చూపు కలిపి అడిగారు – ''మీరు కథలు వ్రాస్తారు కదూ!''

ఎదురు చూడని ప్రస్తావన! ఉలికిపాటుతో కనురెప్పలాడించాను. చిరుకథలు అడపాదడపా వ్రాస్తుంటాను. కలం పేరు ఉపయోగించకుండా స్వయాన నా పేరన వ్రాస్తుంటాను. దీర్ఘమైన ఎడబాట్ల మధ్య సాహితీ ప్రక్రియ చేస్తుంటాను. కాబట్టి ప్రవర్తనా నియమావళిని కథల ప్రచురణలు ఉల్లంఘించవు. అయినా నేను ఇరవై నాలుగు గంటలూ పబ్లిక్ సర్వీసులో ఉండాల్సిన ఓ పబ్లిక్ ఆఫీసరుగా గుర్తున్నమాట వాస్తవం. నేనేమీ బదులివ్వలేదు. నీళ్లు నములుతూ చూడసాగాను. ఆ తరువాత ఆయనే కొనసాగించారు. ''మీవి కొన్ని కథలు చదివాను. వాటిలో ద్యోతకమయే ఆత్మ విశ్వాసం, గాంభీర్యత నాకు నచ్చాయి''.

అది విని నా మనసు తేలికపడింది.

ఆయన కోరికమేర మరునాడు ఉదయాన్నే ఆయనతోబాటు కారులో విజయనగరం బయల్దేరాను. అక్కడికెందుకని అడగలేదు. బంధువులుండి వుంటారు. సాహితీరుచి ఉంది కాబట్టి కవులనో రచయితలనో కలవాలని ఆరాటపడి ఉంటారు. పై అధికార్లతో మెసలడం కత్తిపైన సామువంటిది. ప్రసంగం చేయకుండా నిగ్రహించుకోవడం అవసరం.

మేం మధ్యాహ్నం కల్లా విజయనగరం చేరుకున్నాం. సెంట్రల్ బ్యాంకు వాళ్ల గెస్టుహౌస్‌లో దిగాం. వాస్తవానికి మా స్వస్థలం విజ్జీనగరమే! కాని అది అప్పటి మాట– తాత ముత్తాతల నాటి మాట. నాన్నగారి బదిలీల పరంపరంలో పల్లీలు కొడ్తూ, ఆయన జీవిత విధానంలో బడుగులా చిక్కుకొని ఎండుటాకులా ఎగిరెగిరిపడుతూ ఎట్టకేలకు చెన్నపురిలో వాలి అక్కడే స్థిరపడ్డాను. ఆరోజుల్లో చెన్నపురి అచ్చు పదహారణాల తెలుగు ప్రాంతంలాగే సాహితీ సుగంధాలతో సంస్కృతీ పవనాల సౌరభాలతో గుభాళిస్తుండేది. గతజల సేతుబంధనం!

అనుకున్నట్లే స్నానపానాదులు ముగించిన తరువాత మేం గురజాడ వారు నివసించిన ఇంటిని సందర్శించాం. ఇంట్లోని వాళ్లు మమ్మల్ని సాదరంగా ఆహ్వానించి చల్లటి పానీయాలు ఇచ్చారు. నేను గ్లాసునందుకొని పానీయాన్ని గుటకవేస్తూ ఓరగా భవానీశంకర్‌గారిని చూశాను.

ఆయన మైమరిచి గురజాడవారి తైలవర్ణ చిత్రాన్ని కనులార చూస్తూ పరిసరాలను పరీక్షిస్తూ అప్పటి కన్యాశుల్కం వాతావరణంలోకి వెళ్లిపోయినట్టున్నారు. పారవశ్యంతో ఆయన తనువెల్లా పులకిస్తున్నట్లు తెలుస్తూనే వుంది. అదే సరైన సమయం– ఇనుం ఎర్రగా కాలుతున్నప్పుడే వంపు తీయడానికి సమ్మెట వేయడానికి! నా ట్రాన్స్‌ఫర్ విషయం సుతిమెత్తగా కదపాలనుకున్నాను. కాని ఎందుకో మనస్కరించలేదు.

అటువంటి మృదు మధుర భావనా తరంగాల మధ్య తేలుతున్నపుడు ఎదుటివారి మానసిక పరిస్థితిని పాడుచేయడం అమానుషం. ఊరుకున్నాను. అటుపిమ్మట దుర్గమ్మ గుడిలోకి ప్రవేశించి అర్చనలు అర్పించి, దైవసన్నిధి చుట్టూ ప్రదక్షిణలు చేసి ఆలయ ప్రాంగణంలో కొన్ని నిమిషాలు కూర్చున్నాం. మాటా పలుకూ లేదు. భవానీ శంకరంగారు ఎందుకలా మాటిమాటికీ పరధ్యాన నిమగ్నులవుతున్నారో తెలియడం లేదు. మాట కదపడం పూర్తిగా మానుకున్నారు.

మళ్లీ ఆయన ముఖంలో నల్లమబ్బుల్లాంటి భావచ్ఛాయలు క్రమ్ముకుంటున్నాయి. బరువుగా ఊపిరిపీలుస్తున్నప్పుడు ఓ విధమైన నిస్వనాలు వెలువడుతున్నాయి. అంబలి ముద్ద లాంటి నిశ్శబ్దాన్ని ఎలా చెదరగొట్టాలో తెలియక బాసింపట్టు వేసుకొని ఆయన ప్రక్కన మౌనంగా అలాగే కూర్చున్నాను. ఖంగుమంటూన్న గుడి గంటల మోత నన్ను చిన్ననాటి రోజుల్లోకి అజ్ఞాత జ్ఞాపకాల ఆవరణలోకి తీసుకువెళ్తోంది. ఏలోకాన ఉందో మా బామ్మ చెప్తుండేది. ఆరోజుల్లో శివరాత్రి దినాన విజయనగరం వీధుల్లోకి పలు ఆలయాలు, ఆలయ ప్రాంగణాలు దేవదాసీల కాళ్ల చప్పుళ్లతో, గజ్జెలమోతతో రంగరంగవైభవంగా ఉండేవట. పలుశాస్త్రాలలో దేవదాసీలు ఆరితేరిన వారుగా విరాజిల్లుతుండేవారు. అప్పటి సామాజిక వ్యవస్థలో దేవదాసీల సముచితస్థానం గురించి ''కన్యా



## వెజిటేరియన్ గుడ్లు

బలహీనంగా వున్నవారు, కొన్నిరకాల నేత్రసంబంధ వ్యాధులతో బాధపడేవారికి కోడిగుడ్లు తింటే మంచిదని డాక్టర్లతో బాటు తెలిసిన వారందరూ సలహా చెబుతుంటారు. మాంసాహారులకయితే ఏబాధా లేదు కానీ, శాకాహారులు మాత్రం గుడ్లు తినాలంటే ఇబ్బంది పడతారు. డాక్టర్లు, ప్రభుత్వం కూడా పనిగట్టుకొని కోడిగుడ్డు శాకాహారమేనని ఎంత ప్రచారం చేసినా, గుడ్లు తినడానికి తటపటాయిస్తూనే వుంటారు శుద్ధ శాకాహారులు. వారి సందేహమల్లా ఎంతచెడ్డా పెంటపోగులు, చెత్తకుప్పల్లో నుంచి పురుగులు, క్రిమికీటకాలు, ఇంకా అడ్డమైన గడ్డీ తినే కోళ్లు పెట్టే గుడ్లే కదా అనుకుంటారని భావించారు కాబోలు టాగ్మా ఆగ్రోటెక్ లిమిటెడ్ వారు. అందుకే తాము పెంచే కోళ్లను బయట ఎక్కడా తిరగ నివ్వకుండా, నిర్దిష్టమైన స్థలాలలో పెంచుతూ, వాటికి కొన్నిరకాల ప్రత్యేక వనమూలికలు, మినరల్స్, విటమిన్లు, ప్రొటీన్లతో కూడిన దాణానే పెడతామని, కాబట్టి అవి పెట్టిన గుడ్లు నిస్సందేహంగా శాకాహారమేనని చెబుతున్నారు యీ సంస్థ ప్రతినిధులు. మామూలు గుడ్లతో పోల్చితే ఇవి పరిమాణంలోనూ, పోషక విలువలలోనూ, వ్యాధి నిరోధక శక్తిలోనూ అన్నింటిలోనూ ఎక్కువే. అయితే, కొవ్వు చాలా తక్కువ శాతంలో వుండటం వల్ల వీటిని శాకాహారులతోబాటు స్థూలకాయులు, హృద్రోగులు, మధుమేహవ్యాధిగ్రస్తులు నిరభ్యంతరంగా తాము తినగలిగినన్ని గుడ్లను హాయిగా తినొచ్చని సంస్థ ప్రతినిధులు ఢంకా బజాయించి మరీ చెబుతున్నారు. అరడజను గుడ్లు రు. 22లకు ప్రత్యేక ప్యాకింగ్‌లో లభ్యం కానున్నాయి.



## రవీనా నమ్మకం

పెళ్లయ్యాక రవీనాకు క్షణం తీరికుండట్లేదు. తనిప్పుడు నిర్మాత. అంటే సినిమాలు తీయట్లేదనుకోండి. చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీకి ఛైర్‌పర్సన్. మామూలుగా పెళ్లయ్యాక చాలామంది తారలకు జరిగినట్టే తనకీ వేషాల్లేకుండా పోతున్నాయి. తనూ కమ్మర్షియల్ వేషాలు కాకుండా ఆఫ్‌బీట్ సినిమాలు మాత్రమే చేస్తాననడం ఇందుకు ప్రధాన కారణం. ఇప్పుడు చేస్తోందల్లా ఒక్కటే. అది కూడా టీవీ సీరియల్. 'సాహెబ్ బీవీ ఔర్ గులామ్'. గురుదత్ అలనాటి క్లాసిక్ చిత్రం. సినిమాల్లేకపోయినా ఫర్లేదనీ, తనకు ఇలాంటి టీవీ సీరియల్ ఒక్కటి వున్నా చాలని సంతృప్తిగా చెబుతోంది. ఈ సీరియల్‌తో తను ఇంటింటా బోలెడుమంది అభిమానులను సంపాదించుకుంటానని చాలా నమ్మకంగా చెబుతోంది.

శుల్కం''లోని మధురవాణి పాత్ర స్పష్టపరుస్తోంది.

అంబ ఆలయంతో బాటు శివాలయం కూడా దర్శించి పూజాపునస్కారాలు నెరవేర్చి, కొద్దిదూరం నడుస్తూ వెళ్లి, పాడుపడ్డ ఓ పాతకాలంనాటి సభామండపంపై చతికిలబడ్డాం. విచ్చలవిడిగా వీస్తున్న గాలిలో కాసేపు కూర్చున్నాం. ఎందుకో తెలియదు - ఎదురొచ్చి పయనిస్తున్న పవనాల లోంచి గజ్జెల మోతలు, శృంగార రసమయ గీతాలు, మెత్తని కంఠస్వర నిస్వనాలు చెవులకు సోకుతున్నట్లనిపించింది. ఆలోచనల నుండి తేరుకొని, నాలిక పిడచగట్టుకుపోవడం వల్ల లేచివెళ్లాను. అరఫర్లాంగు దూరాన ఉన్న పళ్ల దుకాణం వేపు. పావుకిలో ద్రాక్ష, అరడజను చక్రకేళీలు, రెండు కొబ్బరిబొండాలు తీసుకొని, దుకాణం వాడికి డబ్బులందించి చిర్నవ్వు చిందిస్తూ వెనుతిరిగాను. ఆశ్చర్యం! భవానీ శంకరం గారు సభామండపంపై కనిపించలేదు. కారు అల్లంత దూరాన నిల్చి ఉందిగాని, డ్రైవరు కూడా కనిపించలేదు. వాడు కడుపు నింపుకోవడానికి మెస్సు వెతికి వెళ్లినట్టున్నాడు. అసహనంగా కళ్లు చికిలించి పొడవైన ఆ వీధి కొనవరకూ సెర్చిలైటులా షార్పుగా దృష్టిరేఖను సారించాను.

భవానీశంకరం గారు భారీ అంగలు వేసుకుంటూ నడిచి వెళ్తున్నారు. గాభరాపడ్తూ, చేతిలోనున్న పళ్లను, కొబ్బరిబోండాలనూ విడవకుండా పరుగువంటి నడకతో వెంబడించాను. మరి కాసేపటికి, ''సార్! సార్!'' అంటూ ఆయన చెంతకు చేరాను. కాని అతనాగలేదు. కంగారు మరింత ఎక్కువైంది. అతను అడ్డూ ఆపూ లేకుండా విసవిసా వెళ్తూనే ఉన్నాడు. చెట్ల పొదల్లోకి విగ్రహంలా కదులుతూ, మలుపు తిరుగుతూ. ఉలిక్కిపడ్డాను.

అల్లంత దూరాన సాహిబుల శ్మశానవాటిక కనిపిస్తోంది. ''సార్! ప్లీజ్! అక్కడికి వెళ్లకండి. దట్టమైన ముళ్లపొదలు, చుట్టూరా గోరీలు. ఎక్కడైనా ఊబిలోకి దిగబడ్తే మనగతి అంతే!'' అతనా పిలుపందకోలేదు. నేను కూడా గ్రహించాను. అతనిక ఆగబోడని. నేనాగి పచ్చటి గడ్డినేలపై చేతిలోని సామాగ్రిని ఉంచి తల పైకెత్తేటప్పటికి భవానీశంకరం గారు చూపు పరిధినుండి దాటిపోయారు. నేనిక జాప్యం చేయలేదు.

చెట్ల కొమ్మల్ని ఇరువైపులా విసిరి కొడ్తూ, గెంతువేస్తూ ముళ్ల పొదల్ని దాటుకుంటూ, గుంటల్లో తప్పటడుగులు వేస్తూ వేగం పుంజుకున్నాను. నిర్మానుష్యమైన, పిట్టల కూతలు కూడా వినిపించని ఓ విశాలమైన ప్రదేశంలో భవానీశంకర్ అరమోడ్పు కళ్లతో చేతులు ముందుకు చాచి కట్టుకొని నిల్చున్నాడు, మౌనమే తానై. ఉలుక్కుండా, పలుక్కుండా ఆయన ప్రక్కకు వచ్చి నిల్చున్నాను.

భవానీ శంకర్ రోదిస్తున్నాడు. అనిర్వచనీయమైన అనుభూతి స్పర్శ ఏదో కన్నీరు రూపేణ వర్షిస్తూ వుంది. అతి దగ్గరితనం గల బంధువుల సమాధి అని గ్రహించాను. అంతర్గతమైన ఆయనలోని ఆక్రందన విని చలించిపోయాను. అది ఆయనగారి తల్లి సమాధే అయి ఉంటుందని ''సారీ సార్!'' తల్లిగారు కదండీ! అన్నాను. ఆయన బదులివ్వలేదు. కనీసం కనురెప్పలు కదల్చి ఇటు చూడలేదు. బరువుగా దీర్ఘంగా నిట్టూర్చి, చెంపలపై జాలువారుతున్న కన్నీటిని తుడవకుండా అన్నారు- ''మా అమ్మగారి కంటే గొప్ప స్త్రీ!''

''అంటే భువనేశ్వరీగారు మీ అమ్మగారన్నమాట!''

''చెప్పాగా- మా అమ్మగారికంటే గొప్ప స్త్రీ అని''

''సారీ! అడ్డు చెప్తున్నందుకు క్షమించాలి. మీ అమ్మగారిపై కోపంగా ఉన్నట్లున్నారు.''

''లేదు. సుతారమూ లేదు. ఈమె నన్ను పెంచి పోషించి పెద్ద చేసింది. విద్యాబుద్ధులు నేర్పి, అంతకంటే ముఖ్యమైన ధైర్యం పోసి కాలేజీకి పంపించింది. జీవిత దృక్పథాన్ని విస్తృతపర్చి చూపించింది. నన్ను కన్నతల్లి అలా చేయలేక పోయారు.

''మీ చిరుప్రాయంలోనే పోయారా?''

''లేదు. అనారోగ్యం! శరీరమంతటా తిమ్మిర్లు. నవనాడులూ లాగడాలు. గుండెల్లో దడదడలు. ఆ కారణాన నన్ను చేరదీసి ఆదరించలేకపోయేవారు. ఆ గడ్డు పరిస్థితిలోనే భువనేశ్వరీగారు నన్ను అక్కున చేర్చుకొని, ఆలనాపాలనా చూసి పెంచి పెద్ద చేశారు. పురాణాల గురించి, పలుశాస్త్రాల గురించి నూరిపోసి అసలైన విద్యాబుద్ధుల్ని

నేర్పించారు.''

''భువనేశ్వరీగారు మీ బంధువులాండీ!'' ఆయనేమీ బదులివ్వలేదు.

నేను విడిచిపెట్టలేదు. ''పాఠాలు నేర్పే పంతులమ్మగారాండీ!''

''కాదు. మావూరి శివాలయానికి అంకితమయిన ఓ దేవదాసీ కూతురు. నాన్నగారు ఆయనకు తోడుగా ఉండటానికి ఆమెను ఇంటికి తీసుకువచ్చారు.''

''సరే, ఇక మీ అమ్మానాన్నల...'' అంటూ అర్థోక్తిలో ఆగి, ఆయన ముఖంలోకి తొంగి చూశాను.

''మా అమ్మానాన్నల సమాధుల గురించే కదూ అడుగుతున్నారు?''

బుర్రూపాను.

''అదిగో అటువైపున తోపు ప్రక్కన ఇద్దరి సమాధులూ ఉన్నాయి.''

''ముందే చెప్పి ఉంటే పువ్వులూ, కుంకమా, అగరువత్తులూ తీసుకువచ్చి ఉండేవాళ్లం. రండి! నమస్కరించి వద్దాం.'' అటువైపు కదుల్తూ పిలిచాను. ఆయన తల అడ్డంగా తిప్పారు.

''టైమయిపోయిందంటారా?''

''కారణం అదికాదు. నేను రాను. అంతే!'' అది విని తుళ్లిపడ్డట్టయ్యాను. ఇదేం విడ్డూరం! అమ్మా నాన్నల సమాధుల్ని దర్శించనంటాడేవిటి ఈ మనిషి! ''ఎందుకో తెలుసుకోవచ్చా?'' నాలో ఉద్వేగ తరంగాలు ఉవ్వెత్తున చెలరేగాయి. ఆయన బదులివ్వకుండా మోకాళ్లపై వంగి, సమాధిచుట్టూ చేతులు పోనిచ్చి కళ్లు మూసుకున్నారు.

''భవానీశంకర్ గారూ! ఇంత దూరమూ వచ్చి అమ్మానాన్నలకు నమస్కరించనంటే ఎలా? నాకు కారణం కావాలి. ఇప్పుడే కావాలి!''

కాసేపు ఆయన అలాగు ఆ సమాధిపై జేరబడి ఆ తరవాత నింపాదిగా లేచారు. ''చెప్తాను. దేవత వంటి భువనేశ్వరీగారికి కనీవినీ ఎరుగనంత అన్యాయం జరిగింది.''

''ఎలాగా? ఆమె అవసరం తీరింతర్వాత ఇంట్లోంచి గెంటేసారా? లేక చివరి రోజులు అధ్వాన్నంగా గడిచాయా?''

''ఒక స్త్రీకి- ముఖ్యంగా భువనేశ్వరీవంటి సున్నిత హృదయురాలికి అన్నపానీయాలు, ఉండటానికి ఓ నివాసం మాత్రమే ముఖ్యం కావు.''

''మరి?''

''ప్రతి స్త్రీ ఇంటాబయటా ఓ పవిత్రమైన స్థానం కోసం పరితపిస్తుంది. తన ఉనికిని గుర్తించమని ఆక్రోశిస్తుంది. ఆ లక్ష్యం కోసం తనను తాను అర్పించుకుంటుంది.''

''ప్రతి స్త్రీ ఇంటాబయటా ఓ పవిత్రమైన స్థానం కోసం పరితపిస్తుంది. తన ఉనికిని గుర్తించమని ఆక్రోశిస్తుంది. ఆ లక్ష్యం కోసం తనను తాను అర్పించుకుంటుంది.''

ఆయన గోడు అర్థమయి బలంగా తల విదిలించాను. ''నో! నో! మిస్టర్ భవానీ శంకర్! మీ ఆలోచనాపథంలో కచ్చితమైన లోపం ఉంది.''

''వై! అండ్ వైనాట్?'' ఆయన అరిచారు. నేను చెక్కు చెదరలేదు. నానుండి వాక్ప్రవాహం కొండనుండి జారే జలపాతం దూకుడుగా పెల్లుబుకింది. ''అప్పటి సామాజిక పరిస్థితుల్ని, ముఖ్యంగా ఆనాటి విజయనగరం వీధుల్లోని సామూహిక విలువల్ని గుర్తుపెట్టుకొని మీరు మాట్లాడాలి. మిమ్మల్ని తల్లిలా చూసుకొన్న భువనేశ్వరీగారిని మీ నాన్నగారు...'' ఆయన అంతలో అడ్డుతగుల్తూ అన్నారు.

''భువనేశ్వరీగారిని భార్యగా స్వీకరించలేదు. మా అమ్మగారు కూడా అడ్డువచ్చి నిల్చున్నారు.

''ఓకే! ఓకే! మీ అమ్మగారు కూడా అన్యాయం చేసారు. భువనేశ్వరి మేడమ్‌కి సముచిత స్థానం ఇవ్వలేదు. అప్పట్లో అది కచ్చితంగా వీలుపడని పరిస్థితి. ఆ రోజుల్లో అలా అనుకోవడం అఘోరమే అవుతుంది.''


''యూ ఆర్ రాంగ్ మిస్టర్ సుబ్రహ్మణ్యా! మీరు చాలా రూల్స్ గురించి చదివి వున్నారు. కొన్ని బలమైన నిబంధనలకు కొన్ని ప్రత్యేకమైన అనివార్యమైన పరిస్థితుల్లో కొన్ని అమూల్యమైన మినహాయింపులు ఉండాయి. మానవత్వాన్ని పుణికిపుచ్చుకొని నిర్దేశించబడ్డవి. అవునా?''

నేను బాధగా ముఖం చిట్లించి కళ్లుమూసుకొని నిల్చున్నాను. భువనేశ్వరి గారి నిండురూపాన్ని ఊహలకుంచెతో రంగులు దిద్ది కళ్ల ముందుకు తెచ్చుకోవడానికి విశ్వప్రయత్నం చేశాను. ఊహుఁ! ఆమె ఊహా చిత్రానికి జీవం పోయడం కష్టతరమైంది. భవానీశంకర్ చకచకా కదలివెళ్లిపోతున్న పాదాల చప్పుడు వినిపిస్తూంది.

రివ్వున వీస్తూన్న గాలులు యేవో ఊసులు- అంతఃపుర రహస్యాలను చెప్పడానికి తాపత్రయ పడుతున్నాయి. నేను చలించకుండా అక్కడ బరువుగా వ్యాపిస్తున్న నిశ్శబ్దాన్ని లక్ష్య పెట్టకుండా అలాగే నిల్చున్నాను.

మహాలక్ష్మి వంటి భువనేశ్వరిగార్కి, అమృతమయి వంటి మీకూ, తల్లికి అన్యాయం జరిగిపోయింది! ఘోరమైన అన్యాయం జరిగిపోయింది! ఉన్నతమైన స్త్రీత్వానికే కళంకం ఏర్పడిపోయింది! హృదయాల్లో తుఫానులా చెలరేగిన ఆక్రందనలకు ఆకాశం స్పందించినట్లుంది. ఎగరేసుకొంటూ వెళ్లిపోయే మేఘాల గుండెలు చెమ్మగిల్లినట్లున్నాయి.

ఉరుములూ మెరుపులూ దిగంతాల దరిదాపుల్లోకి తప్పుకున్నట్లున్నాయి. అందుకే వర్షం ప్రకృతి కనుసన్నల్లో నుండి కన్నీటి జల్లులా నిశ్శబ్దంగా కురవనారంభించింది. నేను మాత్రం చలించకుండా కనురెప్పలు విప్పకుండా ఆ సమాధి ముందు చేతులు ముందుకు జోడించి అలాగే నిల్చున్నాను. ★



## విచికిత్స

అంతా తెలిసినట్టే ఉంటుంది
జీవితమంటే ఇంతేకదా అనిపిస్తుంది
ఆశని శ్వాసగా చేసుకుని
కోరికలకు ఊపిరులూదుతుంటాము.
ఎక్కడో ఒక చిక్కుముడి
కనిపించదూ
విడిపోదూ
అలా అని దాన్ని వదిలించుకోనూ లేము.

ఆకాశంలాంటి మనసులో
దిగులు మేఘాలు
వరద కన్నీరొలికితే తప్ప
మనసు తేటపడదు
తేటపడినా
ఎవరి జీవితాన్ని వాళ్లే జీవిస్తారు
అనేది తాత్పర్యం
ఎవరి దుఃఖం వారిదే
అనేది సారాంశం

తెలతెలవారేవేళ
పచ్చికమీద మంచు ముత్యాలు
అరికాళ్లద్వారా ఒళ్లంతా పాకినవేళ
పరుగుల మీద వెళ్లి
రాత్రి రాల్చిన వెన్నెల పున్నాగపూలను
ఒడినిండా నింపి తెచ్చుకొని
దండలుగా అల్లి మురిసిపోయిన
బాల్యం...

ఇవన్నీ తిరిగిరావని తెలిసినప్పుడు
రహస్యం తెలిసినంత నైరాశ్యం
అయినా నావెర్రిగాని
జీవితమెప్పుడూ నిగూఢ రహస్యమే.

– ఎస్. అరుణ